ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 03.08.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న తరుణంలో దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోది అన్నారు.
2. ఆయుర్వేద ఆహారంగా కొన్ని ఉత్పత్తులకు ధృవీకరణ ఇస్తూ భారత ఆహార భద్రతా ప్రమాణాల సంస్థ ఒక జాబితా విడుదల చేసింది.
3. దేశంలో అనేక ప్రాంతాల్లో ఈ రోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది.
4. లండన్ లోని ది ఓవల్ మైదానంలో జరుగుతున్న చివరి క్రికెట్ టెస్ట్ లో ఈ వేళ కీలకమైన నాలుగో రోజున ఇంగ్లాండ్ భారత్ నిర్దేశించిన 324 పరుగుల విజయలక్ష్యాన్ని చేరుకునే ప్రయత్నం చేయనుంది.

------------------

**PM**

స్వదేశీ ఉత్పత్తులు స్థానికంగా తయారు చేసిన ఉత్పత్తులను ప్రోత్సహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ పౌరులకు పిలుపునిచ్చారు. ఉత్తర ప్రదేశ్ లోని వారణాసిలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన భౌగోళికంగా ఆర్థిక అనిశ్చితి నెలకొన్న సమయంలో దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడమే దేశ సేవకు నిజమైన రుజువని అన్నారు.

**S/B-PM**

ప్రపంచంలో మూడవ అతిపద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించనున్న భారత్ తన ఆర్థిక ప్రయోజనాలను ముఖ్యంగా రైతులు చిన్న పరిశ్రమల ప్రయోజనాలను కాపాడుకోవడంపై దృష్టి కేంద్రీకరించాలని ఆయన చెప్పారు మేక్ ఇన్ ఇండియా ఉత్పత్తులను ముఖ్యంగా రానున్న పండుగ కాలంలో మహాత్మా గాంధీకి నివాళిగా దేశీయంగా తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని ఆయన

పౌరులకు వ్యాపారవేత్తలకు పిలుపునిచ్చారు. 2200 కోట్ల రూపాయలు విలువ చేసే వివిధ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న వారణాసిలో శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేయడంతో పాటు పిఎం కిసాన్ పథకం కింద 20,500 కోట్ల రూపాయలను 9 కోట్ల 70 లక్షల మంది రైతుల ఖాతాలో నేరుగా జమ చేసే ప్రక్రియను కూడా పూర్తి చేశారు.

**NSD**

-------------------------------

**FUR REV. GUJ: ASHWINI VAISHNAW**: కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈరోజు గుజరాత్ లోని భావనగర్ రైల్వే స్టేషన్ నుంచి భావనగర్ అయోధ్య కాంట్ రైలును జెండా ఊపి ప్రారంభిస్తారు ఈ రైలు వారంలో ఒకసారి నడుస్తుంది. రేవా పూణే మధ్య, జబల్పూర్ రాయపూర్ మధ్య మరో రెండు రైళ్ళను కూడా ఆయన వర్చువల్గా ప్రారంభిస్తారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ చత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ సాయి కేంద్ర మంత్రులు మన్ సుఖ్ మాండవ్య ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. కొత్తగా ప్రారంభించిన రైళ్ల వల్ల గుజరాత్ రాజస్థాన్ ఛత్తీస్గడ్ మధ్యప్రదేశ్ ఉత్తర పదేశ్ వాసులకు ప్రయోజనం కలుగుతుందని ఆకాశవాణి విలేకరి తెలియజేస్తున్నా రు.

**NSD**

-------------------------------

**Election Commission:** బూత్ లెవెల్ అధికారుల వేతనాన్ని ఎన్నికల కమిషన్ రెట్టింపు చేసింది. ఎన్నికల ఓటర్ల జాబితాలో తయారీలోనూ సవరణలో నిమగ్నమై ఉన్న బూత్ లెవెల్ అధికారి సూపర్వైజర్ల వేతనాన్ని పెంచింది సవరించిన వేతనాల ప్రకారం బూత్ లెవెల్ అధికారుల వార్షిక వేతనం 6000 రూపాయల నుంచి 12 వేల రూపాయలకు పెంచారు. ఎన్నికల జాబితాల సవరణ పాల్గొనే బి ఎల్ ఓ సూపర్వైజర్లకు ప్రోత్సాహకాన్ని వెయ్యి రూపాయల నుంచి 2000 రూపాయలకు పెంచారు. ఓటర్ల సవరణ జాబితా తయారీ ప్రక్రియలో కీలకపాత్ర పోషించే బి ఎల్ ఓ సూపర్వైజర్లకు ఇప్పుడు వార్షికంగా 18 వేల రూపాయలు లభిస్తుంది.

**NSD**

-------------------------------

**Bihar :** బీహార్ ప్రత్యేక సవరణ అనంతరం ప్రచురించిన ముసాయిదా ఓటర్ల జాబితాకు సంబంధించిన మొదటి 24 గంటల్లో ఒక రాజకీయ పార్టీ నుంచి కూడా ఎటువంటి అభ్యంతరం నమోదు కాలేదని ఎన్నికల కమిషన్ తెలియచేసింది. అర్హులైన ఓటర్ల పేర్లు చేర్చడం అర్హత లేని ఓటర్ల పేర్లు తొలగింపుకు సంబంధించి ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా అభ్యంతరం తెలియచేయలేదని ఎన్నికల కమిషన్ వెల్లడించింది 2025 ప్రత్యేక సవరణ అనంతరం ఎన్నికల కమిషన్ బీహార్ కు ముసాయిదా ఓటర్ల జాబితాను ఈనెల 1వ తేదీన విడుదల చేసింది.

**NSD**

-------------------------------

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

**--------------------**

**FSSAI**: ఆయుర్వేదిక ఆహారంలో కొన్ని ఉత్పత్తులను ఆయుర్వేద ఆహారంగా గుర్తిస్తూ ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికర సంస్థ ఆయుష్ మంత్రిత్వ శాఖతో కలిసి ఒక జాబితాను ప్రచురించింది ఆయుర్వేద ఆహారంగా ఈ ఉత్పత్తులను ధ్రువీకరిస్తున్నట్లు ప్రమాణాల సంస్థ వెల్లడించింది దీంతో అనాది కాలంగా భారత్ లో ఆహారానికి సంబంధించి ఉన్న శాస్త్ర విజ్ఞానం వివేకానికి అధికారిక హోదా కల్పించారు భారత ఆహార ప్రమాణాల ఆయుర్వేద ఆహార నిబంధనలు నియంత్రణలను 2022లో ప్రవేశపెట్టారు.

**NSD**

-------------------------------

**IMD WEATHER:** దేశ రాజధాని ఢిల్లీలో ఈరోజు ఆకాశం మేఘావృతమైంది. ఒక మోస్తరుగా వర్షం కురిసింది అరుణాచల్ ప్రదేశ్ అస్సాం మేఘాలయ సిక్కిం పశ్చిమ బెంగాల్లో హిమాలయ సానువుల దిగువ ప్రాంతం మొదలైన చోట్ల ఈరోజు భారీ నుంచి అతిభారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ తెలియజేసింది. బీహార్ తూర్పు ఉత్తరప్రదేశ్ కేరళ మాహి

తమిళనాడు పుదుచ్చేరి కరెకల్ ఉత్తరఖండ్లో కూడా ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయి కేరళలో నాలుగు జిల్లాలకు వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది ఆరు జిల్లాలకు ఈవేళ ఎల్లో అలెర్ట్ 11 జిల్లాలకు రేపు ఎల్లో అలెర్ట్ జారీ చేశారు. కేరళలో ఇవాళ రేపు అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయి.

**NSD**

-------------------------------

**UP – ACCIDENT**: ఉత్తరప్రదేశ్లని గోండా లో ఈ ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో 11 మంది మరణించారు. నలుగురు గాయపడ్డారు. పృథ్వి నాథ్ ఆలయానికి వెళుతున్న బొలెరో అదుపుతప్పి సరయు నది వంతెన పైనుంచి కాలువలో పడడంతో ఈ ప్రమాదం జరిగింది. యాత్రికులని తీసుకోబడుతున్న బొలెరోలో ప్రమాదం జరిగిన సమయంలో 15 మంది భక్తులు ఉన్నారు. 11 మృతదేహాలను కాలువ నుంచి వెలికి తీయగా నలుగురిని అంతకుముందు రక్షించారు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ ప్రమాదం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించనున్నట్లు ప్రకటించారు.

**NSD**

-------------------------------

**DAY CHILE – MINE:** చిలిలోని ఎల్ టేనంటీ రాగి గనిలో గోడ పాక్షికంగా కూలిన దుర్ఘటనలో మృతుల సంఖ్య రెండు కి పెరిగింది. గనిలో చిక్కుకున్న కార్మికుల కోసం గాలింపు చర్యలు జరుపుతుండగా మరొక మృతదేహం లభించినట్లు అధికారులు చెప్పారు. గురువారంనాడు భూకంపం రావడంతో గని గోడ పాక్షికంగా కూలిపోయిందని భూగర్భంలో 900 మీటర్ల లోతున ఆరుగురు కార్మికులు చిక్కుకొనిపోయారని సహాయ రక్షణ బృందాలు తెలియచేశాయి.  ప్రపంచంలోనే అతిపెద్ద భూగర్భ రాగి గనిలో ఒక కార్మికుడు అంతకుముందే మరణించినట్లు కనుగొన్నారు.

**NSD**

-------------------------------

**CANADA WILDFIRES**: కెనడాలో వ్యాపిస్తున్న కార్చిచ్చుల వల్ల వెలువబడిన పొగతో అమెరికాలో అనేక రాష్ట్రాల్లో వాయు నాణ్యతకు సంబంధించి హెచ్చరికలు జారీ చేశారు. Iowa మిన్నసోటా wisconsin మిచిగాన్ నెబ్రాస్కా ఇండియానా ఇలినోయి రాష్ట్రాల్లో వాయు నాణ్యత తీవ్రంగా దెబ్బతిన్నట్టు హెచ్చరికలు జరిచేసారు పరిస్థితి మరి దారుణంగా ఉన్నట్లు కూడా అధికారులు చెప్పారు. కెనడాలో కార్చిచ్చుల వల్ల అమెరికాలో వాయు కాలుష్యం ల కొనడం ఇది మొదటిసారి కాదు 2023లో రికార్డు స్థాయిలో కార్చిచు కారణంగా అమెరికాలో ఉత్తర యూరోప్లో కాలుష్యం నెలకొంది.

**NSD**

--------------------------------

**CRICKET- IND-ENG TEST:** అండర్సన్ టెండూల్కర్ ట్రాఫి కోసం లండన్ లోని ద ఓవల్ లో జరుగుతున్న ఐదవ చివరి క్రికెట్ టెస్ట్ మ్యాచ్లో ఈరోజు నాలుగో రోజు కీలకమైన ఆట ప్రారంభం కానుంది భారత కాలమానం ప్రకారం మచ్చలు మూడు గంటల 30 నిమిషాలకు ఈ ఆట ప్రారంభమవుతుంది ఈ సిరీస్ లో ఇంగ్లాండ్ ఇప్పటికే రెండు ఒకటి ఆధిక్యంలో ఉండడంతో ఇది భారత్కు సిరీస్ ని డ్రా చేసేందుకు చివరి అవకాశం. ఇవాళ ఆట నాలుగు రోజున ఇంగ్లాండ్ భారత్ నిర్దేశించిన 374 పరుగుల విజయ లక్ష్యాన్ని చేరుకునేందుకు బ్యాటింగ్ను ప్రారంభిస్తుంది. నిన్న ఆట మొదటనానికి ఇంగ్లాండ్ చేసింది.

**NSD**

-------------------------------